దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 252 | ఆదివారం 20. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## సింగరేణి కుటుంబాలకు తీపి కబురు..

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నాన్నారు. సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. జీవో 76 పరిగణనలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను హైకోర్టు ఆదేశాలకు లోబడి 45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోంది
- బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలే..
- వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదు
- విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు..
- అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల
- ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం,
- విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు.
- మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి.
- అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన పూర్తి
- నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది.
- ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే.
- విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు.
- రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు.



వరంగల్ ఎయిర్ పోర్టుకు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

## ఎర్రవల్లి భూముల సర్వే

ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లిలో భూముల సర్వే మరో మలుపు తిరిగింది. కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోని 325 సర్వే నెంబరులో 388 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. అయితే, ఈ భూముల్లో తమకూ వాటా ఉందంటూ శివారు వెంకటాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. 388 ఎకరాల్లో ఎర్రవల్లి గ్రామస్థులకు 250 ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన భూమిలో తమకూ హక్కులు ఉన్నాయని వెంకటాపూర్ వాసులు చెబుతున్నారు. కాస్రా, సిత్వార్ రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులు, సిబ్బంది చేసిన తప్పిదాల కారణంగానే భూ రికార్డుల్లో మార్పులు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తమకు అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు. ఎర్రవల్లిలోని సర్వే నెంబరు 325లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. విడతల వారీగా నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. రైతులు భూమి వద్దకు వచ్చి వివరాలు తెలియజేయాలని నోటీసులో పేర్కొన్నారు.

# పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్

### టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్



**తొలి సమయం హైదరాబాద్**

దానం నాగేందర్ విషయంలో కోర్టు తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కి చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కోర్టు తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. "పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్. తెదేపాలో గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను, కాంగ్రెస్‌లో గెలిచిన సబితను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రులను చేశారు. ప్రభుత్వాలను పడగొట్టి.. పార్టీలను చీల్చిన చరిత్ర భాజపాది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను భాజపా నాశనం చేస్తోంది" అని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ



భారత్ పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. దేశీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరిగిందన్నారు. వర్చువల్‌గా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు 51 వేల కంటే ఎక్కువ నియామక పత్రాలను జారీ చేశారు. 'భారత్ ఇప్పటివరకూ 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. వ్యాపారులు, రైతులు, మహిళలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. గుర్తింపు పొందిన స్టార్టప్‌లు దాదాపు సగం వరకు టైర్-2 టైర్-3 నగరాల నుంచే పుట్టుకొస్తున్నాయి. దేశీయ లక్ష్యాల సాధనకు యువతే కీలకం' అని మోదీ అన్నారు. యువతకు సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

## పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం!

### సీఎం విజయ్ సర్కార్ కొత్త పథకం

- ఎన్నికల హామీ మేరకు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువులకు గ్రాము బంగారు ఉంగరం
- 'తైమామన్ తంగ మోతిరం' పేరుతో స్కీమ్ అమలు
- ఉపఎన్నికల నేపథ్యంలో రెండు నియోజకవర్గాల్లో పథకానికి ఈసీ బ్రేక్



**తొలి సమయం హైదరాబాద్** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల హామీ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని మిగతా 2లో..

## జన్వాడ ఫామ్‌హౌస్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



**తొలి సమయం హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్‌ను నాలాపై కట్టారని.. ఈ నిర్మాణానికి అనుమతులు లేవని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. ఫామ్‌హౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల బృందం జన్వాడ ఫామ్‌హౌస్ వద్దకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫామ్‌హౌస్ భూములను పరిశీలించడంతోపాటు అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చామన్నారు. స్సులో ముందు వరుసలో ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఉన్నారు. బస్సును అడ్డుకోబోయిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు పక్కకు నెట్టారు. ఇన్ని ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఎలా కట్టుకున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ అక్రమాలు జరిగితే నిగ్గు తేలుస్తామన్నారు. ఈ భూములన్నీ సత్యం రామలింగరాజువని, 111 జీవోతో ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికకు బీజేపీ సిద్ధం: కిషన్‌రెడ్డి

**తొలి సమయం హైదరాబాద్**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ కు చెంపపెట్టు లాంటిదని కేంద్రమంత్రి కిషన్?రెడ్డి అన్నారు. ఇప్పటికైనా ఈ రెండు పార్టీలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, బరితెగించి చట్టాన్ని ఉల్లంఘించడం మానుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఏ విధంగా ఎంపీ టికెట్ ఇస్తారని ఇలాంటి అనైతిక పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఖైరతాబాద్ లో ఉప ఎన్నిక వస్తే అందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పెద్ద తేడా లేదని ఈ రెండు పార్టీలు ఒకే రకంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు.

# గుప్పుమంటున్న నాటుసారా!

- నాటుసారాకు బలవుతున్న యువత, మధ్య వయస్కులు, సైతం
- చిన్న వయసులోనే వితంతువులవుతున్న యువతులు
- సారా.. అంబర్.. పాన్ పరాగ్
- డ్రగ్స్, గంజాయి, యువత జీవితాలతో చెలగాటం.
- ఎక్సైజ్ శాఖ... తనిఖీలు తూతూమంత్రమేనా..?



**తొలి సమయంలిసూర్యాపేట/తుంగతుర్తి, సెప్టెంబర్ 19**

పండుగలు వస్తున్నాయంటే... పల్లెల్లో నాటుసారా జోరు పెరుగుతోందా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాలు, తండాల్లో కొన్నిచోట్ల ఉదయం నాలుగు గంటల నుంచే సారా విక్రయాలు సాగుతున్నాయని స్థానికులు జోరుగా ఆరోపిస్తున్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి మూడు జిల్లాలు ప్రక్క, ప్రక్కనే ఆనుకొని ఉండటం వల్ల, ఒకపక్క బెల్లం, పట్టిక వ్యాపారాలు, మధ్య రాత్రి వేళల్లో జోరుగా సాగుతున్నది.

దీనితో కొంతమంది సారాకు అలవాటు పడి, వాళ్లు తాగుతూ, ఇంకొంత ఇండ్లలోనే సారాయి, తయారీ, వ్యాపారం జోరుగా సాగుతున్నది. మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండడంతో, మూలిగేనక్కపై, తాటిపండు పడ్డడు చందంగా మారింది. మద్యం మత్తుకు యువత బానిసలుగా, మారుతుండటం తో కుటుంబాల్లో ఆందోళన నెలకొంటోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### యువత జీవితాలపై... తీవ్ర ప్రభావం.

చిన్న వయసులోనే మద్యం, నాటు సారాకు అలవాటు పడుతున్న యువతలో కొందరు ఆరోగ్య సమస్యలతో, ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మద్యం వినియోగం కారణంగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు దెబ్బతినడంతో పాటు భార్యాభర్తల మధ్య, విభేదాలు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని అంటున్నారు. కొన్ని కుటుంబాల్లో యువకులు మృత్యువాత పడటంతో వారి భార్యలు చిన్న వయసులోనే వితంతువులుగా మారుతున్న, విషాద పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. గడిచిన రెండు సంవత్సర కాలంలోనే, ఒక ప్రక్క ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులు, సాధారణ వ్యక్తులు కూడా, పండుగల పేరుతో మద్యం సేవించి, రాత్రి వేళల్లో వాహనాలు నడుపుతూ సైతం తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు.

### సారా ఒక్కటే కాదు.. పొగాకు, గంజాయి, డ్రగ్స్ ఉత్పత్తులూ ప్రమాదమే.

నాటు సారాతో పాటు అంబర్, పాన్ పరాగ్ తదితర పొగాకు, గంజాయి, డ్రగ్స్ ఉత్పత్తులను నమలడం యువతలో అలవాటుగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం నోటి క్యాన్సర్ సహా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. గంజాయి డగ్స్ కు అలవాటు పడి, డబ్బుల కోసం, ప్రాణాలు సైతం తీస్తున్న సంఘటన కోకోలలుగా సమాజంలో మారింది.

### తెల్లవారితే గ్రామాల్లో... మద్యం కోసం మద్యం ప్రియులు.

కొన్ని గ్రామాలు, తండాల్లో తెల్లవారుజామునే సారా విక్రయాలు ప్రారంభమవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులకు వెళ్లాల్సిన యువకులు, సైతం ఉదయాన్నే మద్యం సేవిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో పని సామర్థ్యం తగ్గడం, కుటుంబ ఆదాయంపై ప్రభావం పడటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తూతూ మంత్రంగా.... ఎక్సైజ్ శాఖ తనిఖీలు.

నాటుసారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ అవి "తూతూమంత్రంగానే ఉంటున్నాయంటూ" కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గ సభ్యులు పరిధిలో కొన్ని కేసులు జరిగినప్పటికీ, అవి కనీసం మీడియా దృష్టికి రాకుండా చేసుకోవడం గమనార్వం. కొందరు అధికారులు అమ్యామ్యాలకు లొంగి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. శాఖలో కొంత మంది వ్యక్తులు, రైడింగ్ కి వస్తున్నామని ముందస్తుగానే తెలియజేయడంతో, ఇంటికి పోయేసరికి ఏమీ లేకుండా కనబడుతున్నాయని, వారికి వారే గుసగుసలాడుకుంటున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, పర్యవేక్షణ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

### యువతను కాపాడాల్సిన బాధ్యత ఎవరిది..?

పల్లెల్లో నాటుసారా, అక్రమ మద్యం, పొగాకు ఉత్పత్తుల, గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్, పోలీస్, వైద్య, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, తల్లిదండ్రులు సైతం, తమ పిల్లలను అదుపులో ఉంచుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. పట్టపగలు సాగుతున్న, అక్రమ విక్రయాలపై ,నిరంతర నిఘా పెట్టాలని, స్థానిక ప్రజలు, వివిధ పార్టీ నాయకులు కోరుతున్నారు.

# ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు

- మాజీ మంత్రి హరీశ్‌రావు
- "ఈ ఏడాది శ్రీశైలంలో ఇప్పటికే 84 టీఎంసీలు తీసుకున్నట్టు మంత్రి ఉత్తమ్ చెప్పారు
- కల్వకుర్తికి ఇప్పటి వరకు కేవలం 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు
- కల్వకుర్తికి నీళ్లు ఎత్తిపోసే.. 5 మోటార్లకు గాను కేవలం 2 మోటార్లు నడుపుతున్నారు.
- 2024, 2025లో కృష్ణానదిలో అత్యధిక నీళ్లు వాడుకున్నామని మంత్రి ప్రకటించారు.
- కానీ, ఈ మూడేళ్లలో తెలంగాణ అతి తక్కువ వాడుకున్నట్టు కేఆర్ఎంబీ లెక్కలు చెబుతున్నాయి.
- ఈ మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు వాడితే.. తెలంగాణ కేవలం 216 టీఎంసీలు వాడింది.
- తెలంగాణ ఏర్పడిన తర్వాత అతితక్కువ వినియోగం 2024-25లో జరిగింది.
- నీళ్లుండి, మోటార్లు ఉండి, వ్యవస్థ ఉండి నడపలేకపోవడమంటే.. ఇది కాలం తెచ్చిన కరవు కాదు,



## కోదాడ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు పెద్దపీట





**తొలిసమయం, సూర్యాపేట/కోదాడ, సెప్టెంబర్ 19:**

కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో భారీ సంఖ్యలో యువత పాల్గొని ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జాబ్ మేళా నిర్వహణ, కంపెనీల ప్రతినిధులు చేపడుతున్న ఎంపిక ప్రక్రియ, యువతకు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహ,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇంటర్వ్యూలు జరుగుతున్న తీరును పరిశీలించారు. భారీ సంఖ్యలో యువత జాబ్ మేళాకు హాజరు కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## పాడె మోసిన జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు బొమ్మనబోయిన వెంకన్న

### -పాడే మోసి మానవత్వం చాటిన కాంగ్రెస్ నేతలు




**తొలి సమయం - తొర్రూరు, సెప్టెంబర్ 19**

తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టకోల అశోక్ తల్లి మాజీ వార్డు సభ్యులు మిట్టకోల వెంకటలక్ష్మి గారు పరమపదించారు. ´నివారము వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం, వారి అంతిమయాత్రలో జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు బొమ్మనబోయిన వెంకన్న లు పాడె మోశారు. వీరి వెంట చేవిటి సదాకర్, వెన్నం సోమిరెడ్డి, తోట అశోక్, వల్లపు రాఘవులు, తలారి అశోక్, గద్దల పరశురాం, వల్లంల వెంకటేశ్వర్లు, జక్కా రామ్ రెడ్డి, మహంకాళి సంపత్, ఎర్రం రాజు యాదవ్, మందపురి శ్రీధర్, బొజ్జ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉప జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

### ప్రసవాలు పెంచండి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి - డిప్యూటీ డి.ఎం.హెచ్.వో సుధీర్ రెడ్డి



**తొలి సమయం - దంతాలపల్లి,సెప్టెంబర్ 19;**

తొర్రూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి శనివారం దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్, రోగుల వివరాల రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. అన్ని గ్రామాలలో కాలానుగుణంగా వచ్చే జ్వరాలు, దోమల వల్ల వచ్చే వ్యాధులు ప్రబలకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలని వైద్యాధికారి డాక్టర్ కవితకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ వైద్యాధికారి డాక్టర్ చందు, ప్రజారోగ్య నర్సు, నర్సింగ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సత్యనారాయణ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ, పర్యావరణ పరిరక్షణపై మరియు కెరీర్ గైడెన్స్ పై అవగాహన

**తొలి సమయం , మహబూబాద్ /డోర్నకల్ సెప్టెంబర్ 19,**

ముల్కలపల్లి జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి గారి అధ్యక్షతన జరిగిన 9, 10వ తరగతి విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ, వాటి వినియోగం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీఐ ఫార్మర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మగాని నర్సింహారావు విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ విధానం, వాటిని వర్షాకాలంలో అనువైన ప్రదేశాల్లో విత్తనాలుగా నాటే విధానం గురించి వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు పెంచడం, అడవులను అభివృద్ధి చేయడం, ప్రభుత్వ స్థలాలు మరియు అటవీ ప్రాంతాల్లో విత్తనాలను నాటడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్, రీజియన్-3, ఎండీ నవాబ్ పాషా విద్యార్థులకు భవిష్యత్తులో అందుబాటులో ఉన్న వివిధ వృత్తి అవకాశాలపై





ప్రేరణాత్మక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జపనీస్ జీవన సూత్రమైన 'ఇకిగాయ్' గురించి వివరిస్తూ, మనకు ఇష్టమైన పని, మన నైపుణ్యాలకు అనుగుణమైన పని, సమాజానికి ఉపయోగపడే పని, ఆదాయం అందించే పని మధ్య సమన్వయం సాధించడం ద్వారా జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి లక్ష్మా గారు పాల్గొని వక్తలను అభినందించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను, ప్రస్తుత కాలంలో పర్యావరణ సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ ప్రణాళికపై అవగాహన పెంపొందింది.

## ఈ నెల 27న ,ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా సభను జయ ప్రదం చేయండి..

**తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 19**

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యం లో ఈ నెల 27న వరంగల్ హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హనుమకొండ జరుగ బోయే ఎవరి కులం ఎంతో అంత వాటా కోసం జరుగుతున్న బహిరంగ పంచాయతీ సభకు మానుకోట జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల ప్రజలు విద్యార్థులు మహిళలు అనేక సంఖ్యలో పాల్గొనాలని జేఏసీ జిల్లా కన్వీనర్ ముంజాల రాజేందర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జాక్ కన్వీనర్ చందా మల్లయ్య మరియు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య లు మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న అధిక సంఖ్యలో ఉన్న బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన వాటా ఇవ్వలేదు అన్నారు, అల్ప సంఖ్యాకులైన ఆధిపత్య కులాల వారే అధికారంలో ఉండి అధిక అసంఖ్యాకులైన బీసీ ఎస్సీ ఎస్టీ ల వీసా అవసరాలు విద్యా వైద్యం నించలేని ధైర్యస్థితిలో ఉంచారు కనుక పోరాటం చేయాలని పిలుపునిచ్చా

ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గండి వీరేందర్ గౌడ్, డీ స్ పి జిల్లా ఇంచార్జ్ రాంపక సుధాకర్ మహారాజ్.



దుగ్గి గోపాల్ రజక. రజక సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్, మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెల్లి బిక్షపతి మహారాజ్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకన్న గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, రమణ బోయినా వీరన్న ముదిరాజ్. జిల్లా కార్యదర్శి, నేతుల వెంకన్న యాదవ్. యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు,గంధసిరి వేణు తెలంగాణ ఉద్యమ కారుడు, దుగ్గి రవి రజక. రజక సంఘం జిల్లా కార్యదర్శి, అడపా మాలికర్జున్ మేర, మేర సంఘం రాష్ట్ర నాయకులు, మందుల యాకన్నా మహారాజ్, బోడ రమేష్ నాయక్. ఎల్ ఎచ్ పి స్ జిల్లా అధ్యక్షులు, పేరం విరస్వామి. ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు, దాసరి లక్ష్మి నివాస్ ఏం జె స్ జిల్లా ఉప అధ్యక్షులు, నోముల నరేందర్ అడ్వెకెట్ కోట మల్లేష్, మోకు దెబ్బ జిల్లా అధికార ప్రతినిధి లింగాల విరభద్రం గౌడ్, దాసరి రాములు బి . బంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎమ్ఎస్ జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయండి

### ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య

**తొలి సమయం ,సూర్యాపేట/ నూతనకల్ సెప్టెంబర్ 19**

ఈనెల 28,29,30న ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించి, అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై ఆధారపడి నూటికి అరవై శాతం మంది ప్రజలు జీవిస్తున్నారని అన్నారు. ఆ విధంగా ఉపాధి కల్పించే దేశంలో వ్యవసాయ రంగాన్ని క్రమంగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఆ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతాంగం పై ఉన్నదని ఈ నేపథ్యంలోనే



ఏఐకేఎంఎస్ జాతీయ నాలుగో మహాసభలు జరుగుతున్నాయని ఈ సభల సందర్భంగా ఈ నెల 28న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనిలో పెద్ద ఎత్తున రైతు, కూలీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య,భూపాల్ రెడ్డి,కూసు ఉప్పలయ్య,మున్నా అశోక్,జయసుధ,సుజాత,సైదులు తదితరులు పాల్గొన్నారు 28,29,30న ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించి, అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై ఆధారపడి నూటికి అరవై శాతం మంది ప్రజలు జీవిస్తున్నారని అన్నారు. ఆ విధంగా ఉపాధి కల్పించే దేశంలో వ్యవసాయ రంగాన్ని క్రమంగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఆ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతాంగం పై ఉన్నదని ఈ నేపథ్యంలోనే ఏఐకేఎంఎస్ జాతీయ నాలుగో మహాసభలు జరుగుతున్నాయని ఈ సభల సందర్భంగా ఈ నెల 28న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనిలో పెద్ద ఎత్తున రైతు, కూలీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య,భూపాల్ రెడ్డి,కూసు ఉప్పలయ్య,మున్నా అశోక్,జయసుధ,సుజాత,సైదులు తదితరులు పాల్గొన్నారు

## తొర్రూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తులు, షూస్ పంపిణీ

- విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన వైస్ చైర్మన్ రజినీ రాజశేఖర్
- విద్యే భవిష్యత్తుకు పునాది వైస్ చైర్మన్
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**తొలి సమయం - తొర్రూరు, సెప్టెంబర్ 19**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు





చేస్తున్న విద్యార్థుల సంక్షేమ పథకాల్లో భాగంగా తొర్రూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం దుస్తులు, షూస్ ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్ హాజరై చిన్నారులకు స్వయంగా దుస్తులు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రజినీరాజశేఖర్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి చదువును ఆయుధంగా మలచుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తన వంతుగా పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, తమకు నచ్చిన రంగంలో నైపుణ్యం సాధించి, మంచి ఉద్యోగాలు పొంది కుటుంబానికి, సమాజానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాట్ల ఉప సర్పంచ్ తండ్రిని పరామర్శించిన జిల్లా నాయకులు

**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 19**



శనివారము ఖమ్మంలోని క్యూర్ ఎమర్జెన్సీ హాస్పిటల్‌లో పెరాలసిస్‌తో చికిత్స పొందుతున్న ఉప సర్పంచ్ మిడతపల్లి మధు తండ్రి మిడతపల్లి వెంకటయ్య ని దాట్ల గ్రామ మాజీ సర్పంచ్,జిల్లా నాయకులు కొమ్మినేని రవీందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు హాస్పిటల్ సిబ్బందిని కలిసి వెంకటయ్య ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి.

### డీఎస్పీ వెంకన్నబాబు.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 19:**

ఇల్లందు, రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, బెదిరింపులు, దాడులు, అక్రమ కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలు, ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. గత నేర చరిత్రను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవిస్తూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐలు సురేష్, సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, ఉమా, సారంగపాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అచీవర్ అబ్దుల్ నుమాన్‌కు ఘన సన్మానం.



**తొలి సమయం, పాల్వంచ, సెప్టెంబర్, 19:**

పాల్వంచ, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అచీవర్ అబ్దుల్ నుమాన్‌ను జమాత్-ఇ-ఇస్లామీ హింద్ (జీ×ఎ) ఉమెన్స్ వింగ్ పాల్వంచ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమన్నారు. కరాటేలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో, బాక్సింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాల్వంచతో పాటు తెలంగాణకు దేశ, విదేశాల్లో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ షహనాజ్, జిల్లా రూరల్ ప్రెసిడెంట్ సఫుర సుమయ్య, జె . ఐ.హెచ్. పాల్వంచ యూనిట్ ప్రెసిడెంట్ ఫహిమీద బేగం, నజ్మా, సభ్యులు పర్వీన్, నస్రిన్, సమీనా, రాబియా, అబ్దుల్ నుమాన్ తల్లి ఆయేషా ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఐ.కే.ఎంఎస్ .జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి.




**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 19:**

బోయితండా: ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు మండలం బోయితండా పంచాయతీ సర్వే తండాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి, పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఏఐకేఎంఎస్ ఇల్లందు మండల కార్యదర్శి మూడు మాలు, బోయితండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, కూలీల సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గుగులోత్ శ్రీను, హరి, శంకర్, లక్ష్మణ్, వల్మా, చిన్న, శ్రీను, రవి, అనిత, కుస్మా తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 108 ప్రసాదాలు స్వామివారికి సమర్పించిన హౌసింగ్ బోర్డ్ కాలనీ..



**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 17**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 108 ప్రసాదాలు స్వామివారికి సమర్పించి నట్లు హౌసింగ్ బోర్డు కాలనీ ప్రెసిడెంట్ గార్లపాటి మోహన్ రెడ్డి ప్రెస్ నోట్ ద్వారా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది కాలనీవాసులు, మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు

# బార్ మరియు బెంచ్ సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకం..

- **న్యాయ వ్యవస్థ ను మరింత ప్రజలకు చేరువ చేయడానికి పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత..**
- **హై కోర్ట్ జడ్జి జస్టిస్ ఇవి వేణుగోపాల్..**

**తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 19**



మరిపెడ మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవనంను ప గౌరవ హైకోర్టు జడ్జ్ జస్టిస్ శ్రీ ఈవి వేణుగోపాల్, జస్టిస్ శ్రీ ఎన్. రాజేశ్వరరావు, జస్టిస్ శ్రీ బిఆర్.మధుసూదనరావు ప్రారంభించారుఈ సందర్భంగా ఈవి వేణుగోపాల్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. న్యాయవ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి బార్ మరియు బెంచ్ మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. కోర్టులో వాదనలు వినిపించే ప్రతి న్యాయవాది ఆఫీసర్ ఆఫ్ ది కోర్ట్ గా వ్యవహరిస్తూ, న్యాయస్థానానికి సహకరించాలన్నారు చట్టపరమైన అంశాలను సమగ్రంగా కోర్టు ముందుంచాలని సూచించారు.న్యాయమూర్తులు ప్రతి కేసును ఎంతో శ్రద్ధగా పరిశీలించి, చట్టపరమైన అంశాలను అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికీ అందాలి**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు, న్యాయపరమైన రక్షణలు అందరికీ సమానంగా అందేలా చూడాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థ, బార్, కార్యనిర్వాహక వ్యవస్థతో పాటు ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.

సమాజంలోని బలహీన వర్గాలు, ఆశ్రయ గృహాల్లో ఉన్న పిల్లలు మరియు ఇతర అవసరమైన వారికి చట్టపరమైన రక్షణ, సంక్షేమ సేవలు అందేలా న్యాయవ్యవస్థ మరియు కార్యనిర్వాహక వ్యవస్థ

**న్యాయస్థాన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

న్యాయవ్యవస్థపై పెరుగుతున్న పని భారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన కోర్టు భవనాలు, సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతులు అవసరమని గౌరవనీయ న్యాయమూర్తి పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్త జిల్లాలకు తగిన న్యాయస్థాన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సహకారం అందించాలని కోరారు.

**మహబూబాబాద్ జిల్లా కోర్టు భవనానికి త్వరలో శంకుస్థాపన**

వరంగల్ జిల్లా నుంచి విడిపోయి ఏర్పడిన మహబూబాబాద్ జిల్లాకు పూర్తిస్థాయి జిల్లా కోర్టు భవనం అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టు భవనానికి త్వరలోనే గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు, న్యాయవ్యవస్థకు చెందిన అధికారులు మరియు ఇతర సంబంధిత విభాగాల సమన్వయం అవసరమని అన్నారు.

**జిల్లా కలెక్టర్ కృషికి అభినందనలు**

జిల్లా కలెక్టర్ న్యాయస్థాన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పట్ల చూపుతున్న నిబద్ధతను గౌరవనీయ న్యాయమూర్తి అభినందించారు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా కూడా ఆమె కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.

మరిపెడ న్యాయస్థాన ఏర్పాటుకు సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, పి డి జె మురళీ మోహన్, ఇతర న్యాయమూర్తులు, న్యాయస్థాన సిబ్బంది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు మరియు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మరిపెడ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు.బార్--బెంచ్ సమన్వయంతో మరిపెడ న్యాయస్థానం ప్రజలకు సత్వర, సమర్థవంతమైన న్యాయం అందించే కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గౌరవ న్యాయమూర్తులు శ్రీ ఎన్. రాజేశ్వర్ రావు, గౌరవ శ్రీ బిఆర్. మధుసూదనరావు, మాట్లాడుతూ జిల్లాలో కోర్టు భవనం ప్రారంభించడం సంతోషం కలిగించిందని, అంతకు ముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గౌరవ న్యాయమూర్తులకు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సీనియర్, జూనియర్, జడ్జిలు శ్రీ డికె మురళీమోహన్, శాలిని షాకెల్లి, స్వాతి మురారి, కృష్ణతేజ్, ధీరజ్ కుమార్, జీవన్ కుమార్, మహతి వైష్ణవి, అఖిల, దిలీప్ కుమార్ నాయక్, సూర్య చంద్రకళ, క్యాన్ లాల్, చండే శరీ దేవి, జ్యోత్స్న, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, సంబంధిత జిల్లాలబార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవలో భాగంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 19:**

హనుమంతుల పహాడ్: ఇల్లందు మండలం సుదిమళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని హనుమంతుల పహాడ్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై తమ ఆలోచనలను వ్యాసాలు, చిత్రాల రూపంలో వ్యక్తం చేశారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజ సుకన్య, కార్యదర్శి ఎం.డి. అజహర్, ఉపసర్పంచ్ ఉకే లక్ష్మీనారాయణ, పాలక మండలి సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఈ. రమేష్, ఉపాధ్యాయులు రత్న ప్రభాకర్, కె. సుజాత, బి. కళావతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 19:**

తిరుమల: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సహచర ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.శ్రీవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 76 జీఓ ప్రకారం సింగరేణి స్థలాలను రెగ్యులరైజ్ చేయాలి

### సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 19;**

ఇల్లందు: సింగరేణి ఆధీనంలో ఉన్న, ఓసీ పరిధిలో లేని స్థలాలను 76 జీఓ ప్రకారం రెగ్యులరైజ్ చేసి, ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలు అందించాలని విజయలక్ష్మీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు కోరారు. ఈ మేరకు ఇల్లందు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. విజయలక్ష్మీనగర్‌కు సుమారు 130 ఏళ్ల చరిత్ర ఉందని, సింగరేణిలో పనిచేసిన కార్మిక కుటుంబాలు నాలుగు తరాలుగా ఇక్కడ నివసిస్తున్నప్పటికీ సరైన ఇళ్లు, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇళ్ల నిర్మాణం, మరమ్మతులకు సింగరేణి అనుమతుల పేరుతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల 76 జీఓ ద్వారా సింగరేణి ఆధీనంలోని ప్రభుత్వ, ఇతర స్థలాల్లో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజలకు రెగ్యులరైజేషన్ కల్పించే అవకాశం ఉందని, ఇల్లందులోని ఇతర ప్రాంతాల్లో కూడా ఈ విధానం అమలైనందున విజయలక్ష్మీనగర్‌ను కూడా రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు.స్పందించిన ఎమ్మార్వో సమస్యను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో సర్పంచ్ ఎమ్మార్వోకు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కష్టంతో కాదు ఇష్టం తో చదవాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 19:**

జిల్లా కేంద్రం లో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ..జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు తో పాటు అత్యధిక ఫలితాలను కూడా సాధిస్తున్న కాలేజీ ఏకైక బాలికల కళాశాలని కళాశాల అన్నారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం ఇప్పటినుంచి కష్టంగా కష్టంతో కాకుండా ఇష్టంతోనే ప్రయత్నం చేసినట్లయితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఇప్పటి యువత సెల్ ఫోన్ మత్తులో పడి విలువైన జ్ఞానాన్ని ఆర్జించే సమయాన్ని వృథా చేసుకుంటున్నారని సెల్ ఫోన్ జ్ఞానం కోసం వినియోగించుకోవాలని, విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగినవారని వారిని ఆదర్శంగా తీసుకొని వారు సూచించే సూచనలు ఆచరించి భవిష్యత్తు పొందాలని తెలియజేశారు




లక్ష్యసాధనలో ఒకసారి అపజయం పొందినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో కృంగిపోవద్దని, ధైర్యంతో ముందుకు దూసుకెల్లడమే విజయానికి సోపానమని, జీవితంలో ఆటుపోట్లు సహజమని వాటిని ఎదుర్కొని ముందుకెళ్లేవాడే విజేతగా నిలుస్తాడని అదేవిధంగా ఇంటర్మీడియట్ స్థాయి నుంచి మన సాధించాలనుకున్న లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా చదవాలని అన్నారు.

మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ మదార్ గౌడు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పొందడమే కాకుండా ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఒక క్రమశిక్షణమైన విద్య విలువలను కలిగి ఉండి విద్యార్థులకు అనునిత్యం అందుబాటులో ఉండటం వల్ల అడ్మిషన్లు కానీ ఫలితాలు కానీ చాలా ఉత్తమంగా ఉన్నాయని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడానికి కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గారు చేస్తున్న కృషి అద్భుతమని విద్యార్థులందరూ ఈ కళాశాలలో చేరడం వారు చేసుకున్న అదృష్టమని అలాగే మంచిగా ఉన్నత స్థితిలో నిలవాలని సూచించారు

అతిథిగా విచ్చేసిన డాక్టర్ పొక్కుల సంస్కృతి మాట్లాడుతూ గర్ల్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరూ కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని, దానికోసం ఆడవాళ్ళం మనమేం చేస్తాం అని ఆలోచించకుండా, ఆడవాళ్ళం కాబట్టి ఏదైనా సాధించగలం అనే పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. మన నాన్న మన గురించి మాత్రమే ఆలోచిస్తారు కానీ కళాశాల ప్రిన్సిపాల్ గారు మాత్రం కళాశాలలో ఉండబడే అందరి ఆడపిల్లల గురించి ఆలోచిస్తారు కాబట్టి మీరు ధైర్యంగా ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్నారు కాబట్టి తల్లిదండ్రుల తర్వాత ఇక్కడి అధ్యాపకుల మంచి బోధనతో మీరు ఉత్తమ విద్యార్థులు తయారు కావాలని సూచించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ వివి నాగేందర్ పెండ్లి అశోక్ 11వ వార్డు కౌన్సిలర్ బోడ రవి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చొప్పరి శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు సాదిక్ అలీ, పర్వీన్ బేగం, రవికిరణ్, నవీన్ కుమార్,రియాజ్, స్వాతి, భార్గవి, కిరణ్, స్వరూప, సృజన, పూర్ణిమ,

రవి భాగ్యలక్ష్మి లక్ష్మీ ఉమా అక్షర ప్రభాకర్ నవోదయ వెంకన్న మహమ్మద్ భాష జానీ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం విద్యార్థినిల సాంస్కృతి కార్యక్రమాలు చాలా ఉత్సవ భరితంగా, ఆహ్లాదకరంగా అందరినీ ఆకట్టుకోవడం జరిగింది.

## స్వామి వినాయక? మీ పేరిట వాడిన నీళ్లు ఎంత? ఖర్చయిన కరెంట్ ఎంత...


రిటైర్డ్ టీచర్... శర్మ కరీంనగర్ నగర్

ఇందులో మొదటి దానికి సంబంధించి హైదరాబాద్ సిటీ లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన 43,700 వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడానికి చెరువులు,కుంటలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.మిగిలిన చెరువుల్లో వర్షాభావ పరిస్థితులు ఒకవైపు కాగా,వాటిని ఆనుకుని బహుళ అంతస్తుల్లో నిర్మించిన అపార్ట్మెంట్లు మరొక కారణం.మిగిలిన చెరువుల్లోకి వర్షం నీరు రాకుండా ఈ అపార్ట్మెంట్లు అడ్డుగోడలుగా నిలిచి,పూర్తిగా ఎండిపోయాయి.దాంతో కబ్జాలకు గురికాగా మిగిలిన చెరువుల్లో వినాయకుని నిమజ్జనం కోసం వాటర్ ట్యాంకర్ల తో చెరువులను నింపుతున్నారట.

చెరువులు,కుంటలు మాయమైపోయిన ప్రాంత ప్రజలు వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు 15 నుండి 20 కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుందని ప్రజలు లబోదిబో మంటున్నారని ఆ వార్త సారాంశం.

వీటికి కారకులు ఎవరు...?

మనమే కదా..!మనుషులమే కదా..!

డబ్బు ఆశతో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వనరుల విధ్వంసం చేసింది మనలోని మనుషులే కదా..! మనమే ఆలోచించాలి.

ఇక రెండవ వార్తకు సంబంధించి...

ఇటీవల సెల్ ఫోన్ లలో వేలం వెర్రిగా 1980 లో తాము ఎలావున్నామో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ సృష్టించే ఊహాజనిత ఫోటోల్లో చూసుకుని తెగమురిసిపోతున్నారు...

కానీ,ఇలాంటి ఫోటోలను మన సంతోషానికి" ఎ . ఐ ." ద్వారా సృష్టించుకోవడం వల్ల నీరు,విద్యుచ్ఛక్తి విపరీతంగా ఖర్చు చేయబడుతుందట.ఇది మనకు తెలియకుండానే జరుగుతుంది.దీని వల్ల ప్రపంచవ్యాప్తంగా మరో ముప్పై ఏళ్లలో నీటికొరత,విద్యుచ్ఛక్తి కొరత తీవ్రరూపం దాల్చుతుందని నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

మన సంతోషానికి భవిష్యత్ తరాలను అంధకారం లోకి నెడుతున్నది మనం కాదా...ఒక్క సారి ఆలోచించండి.

ఇప్పటికే ఫసిఫిక్ సముద్రంలోని ఉపరితల జలాల్లో కనీస వేడికన్న అధిక వేడి వల్ల వీచే గాలులతో ప్రపంచ వ్యాప్తంగా వర్షాభావం పరిస్థితుల మూలంగా ప్రజలు తల్లడిల్లుతున్నారు.దీనినే మనం "ఎల్ నినో" అంటున్నాం.దీని ప్రభావం భారత దేశంపై అధికంగా ఉందట.

ఇప్పటికైనా ప్రతి ఒక్కరం ప్రకృతి వనరులను కాపాడి,భవిష్యత్ తరాలకు జీవించే హక్కును ప్రసాదిద్దాం...

మనకు సంతోషాలు అవసరమే కానీ,మితిమీరిన సంతోషాలు ఎందుకని ప్రశ్నించుకుందాం...

మీ ఆలోచనలను కూడా పంచుకోండి...

## పద్మ శాలి కుల బంధువులకు ఘన సత్కారం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 19**

తాటిపాముల హరిప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక మండపం లేపాక్షి రోడ్డు నందు పద్మశాలి కుల పెద్దలు గౌరవనీయులు ధర్మారావు శ్రీ పుట్ట శంకరయ్య చిప్ప శ్రీనివాస్ వేముల ప్రసాద్ భోగ నారాయణ పద్మశాలి కుల బాంధవులందరినీ ఘనంగా సత్కరించి భోజన కార్యక్రమాలు నిర్వహించినారు..

## మాదిగ సంక్షేమ సంఘం మొదటి సమావేశం ఏర్పాటు

- **సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక**
- **అధ్యక్షులుగా పోలెపాక ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా మూరగుండ్ల యాదగిరి**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 19:**

మాదిగ సంక్షేమ సంఘం మొదటి సమావేశం కేసముద్రం మండలంలోని శ్రీలక్ష్మి సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం జరిగింది.ఈ సమావేశంలో సంఘం యొక్క పేరు, విధివిధానాలు చర్చించిన అనంతరం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం అయినది.సంఘం యొక్క నూతన అధ్యక్షులుగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పోలెపాక ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా కల్వల గ్రామానికి చెందిన మూరగుండ్ల యాదగిరి,ఉపాధ్యక్షులుగా ఉప్పరపల్లికి చెందిన మంద సాయి బాబా,కేసముద్రం కు చెందిన సోమారపు మదర్, సహాయ కార్యదర్శిగా ధనసరికి చెందిన చింతకుంట్ల వెంకన్న,కోశాధికారిగా కేసముద్రం విలేజ్ కి చెందిన పందుల సారయ్య ,గౌరవ సలహాదారులు,ఆడిట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే సంఘం ఏర్పాటు ఆనందంగా ఉందని,సంఘం యొక్క అభివృద్ధికి,సంఘం సభ్యుల అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు.

## మాదారపు సత్యనారాయణ కుటుంబానికి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పరమార్శ

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 19:**



కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి సగృహానికి వెళ్లి వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మరో ధైర్యాన్ని కల్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని,గ్రామాభివృద్ధికి ఆయన అందించిన సేవలు, ప్రజా ప్రతినిధిగా ఆయన అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ పరామర్శలో ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ మర్రి నారాయణరావు,ఖానాపురం మాజీ ఎంపీపీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు,మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మండల అధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్,సర్పంచ్ లు జ్యోతి పవన్, వాంకుడోత్ రవి నాయక్,కౌన్సిలర్లు ఆగే రాము,దూడపాక కృష్ణ, ఏర్పుల కుమారస్వామి, పెదగాని వెంకన్న, సొల్లేటి సత్యనారాయణ గౌండ్ల వెంకన్న,బెత్యం రవీందర్, వెంకన్న,భూక్య బాలరాజు,ఎలుక దేవి రెడ్డి,ఎలుక రామ్ రెడ్డి, బాలు నాయక్,గంగ్యా తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడపై పక్షపాతమా?

**కొత్త కాలనీలకు భారీ రోడ్లు.. 40 ఏళ్ల దళితవాడకు గుంతల మట్టి రోడ్లు**

**తొలిసమయం, కొత్తగూడెం, సెప్టెంబర్ 19 :**





చుంచుపల్లి మండలం, నందాతండా గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల విషయంలో పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన బంజారాహిల్స్ ప్రాంతంలో భారీ రోడ్లు నిర్మిస్తుండగా, సుమారు 40 ఏళ్ల చరిత్ర ఉన్న దళితవాడలో ఇప్పటికీ గుంతల మట్టి రోడ్లే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నంబర్ల మంజూరుకు రూ.30 వేల వరకు, భూ వివాదాలు, ఆక్రమణల విషయంలో రూ.50 వేల వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పల్లె దవాఖానకు కేటాయించిన స్థలం, ప్రహరీ, రహదారి సౌకర్యాల విషయంలోనూ నిర్లక్ష్యం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై డీఎంహెచ్ఓతో పాటు సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జూరాల డ్యామ్ లో నీళ్లు ఉండి నీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం : కేటీఆర్



జూరాల ఆయకట్టు పరిధిలో సాగునీరు, విద్యుత్ సరఫరా సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు, విద్యుత్ అందకపోతే వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. శనివారం పెబ్బేరు మండలంలోని గుమ్మడం క్రాస్ రోడ్డు వద్ద రైతులతో మాట్లాడిన ఆయన, గుమ్మడం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లోని లాగ్‌బుక్‌ను పరిశీలించి విద్యుత్ సరఫరా పరిస్థితిపై అధికారులను ఆరా తీశారు. అనంతరం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్డు షోలో రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పెబ్బేరు చౌరస్తాలో చెబుతున్నా యాది పెట్టుకో రేవంత్ అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జూరాల ఆయకట్టు కింద ఒక్క ఎకరం ఎండినా నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని హెచ్చరించారు. రైతుల నుంచి సమస్యలు తెలుసుకున్న కేటీఆర్ గుమ్మడం సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కేటీఆర్ నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో సాగు పనులు దెబ్బతింటున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కొందరు రైతులు రోజుకు సుమారు ఐదు గంటలపాటు మాత్రమే విద్యుత్ వస్తోందని, కాలువకు నీరు కూడా అందడం లేదని తమ గోడు వెళ్లబోసుకున్నట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి.మరోవైపు సబ్‌స్టేషన్ సిబ్బంది ఎక్కువ గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెబుతున్న నేపథ్యంలో వాస్తవ పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకోవాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. లో-వోల్టేజీ, తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల వ్యవసాయ మోటార్లు దెబ్బతింటున్నాయని రైతులు చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. అధికారులు సమాధానం చెప్పాలి విద్యుత్ సరఫరాపై సబ్‌స్టేషన్ అధికారులను కేటీఆర్ ప్రశ్నించారు. విద్యుత్ కోతలపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో అధికారులు సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. రైతులకు వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా అవుతోందో లాగ్‌బుక్‌తో పాటు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. . పాలమూరు-రంగారెడ్డికి 90 శాతం పనులు పూర్తిచేశాం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై కూడా కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాజెక్టు పనుల్లో 90 శాతం పూర్తయినప్పటికీ 10 శాతం మిగిలిన పనులను పూర్తి చేయకుండా పాలమూరు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లి సాగునీటి విస్తరణకు చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాలపై తెలంగాణకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి.కృష్ణా జలాల వినియోగం విషయంలో తెలంగాణ ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తమ నీటి ప్రయోజనాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయని, తెలంగాణ మాత్రం ఈ విషయంలో ముందస్తు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచే అంశాన్ని ప్రస్తావిస్తూ భవిష్యత్తులో పాలమూరు ప్రాంతంపై దాని ప్రభావం పడే అవకాశం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు కృష్ణా జలాల్లో దక్కాల్సిన వాటాను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏపీకి నీళ్లు వెళ్తుంటే తెలంగాణకు ఎందుకు రావు పోతిరెడ్డిపాడు, వెలిగొండ తదితర మార్గాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీరు వెళ్తోందని కేటీఆర్ ఆరోపించారు. జూరాలకు ఎగువ ప్రాంతాల నుంచి నీరు రావడం లేదని చెబుతూ కాలువలకు నీటి విడుదలను నిలిపివేయడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. తెలంగాణ రైతులకు సాగునీటి అవసరం ఉన్న సమయంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపులను అవసరానికి అనుగుణంగా నిర్వహించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. సీఎం సొంత ప్రాంతంలోనే రైతులు రోడ్డెక్కుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత ప్రాంతానికి సమీపంలోనే రైతులు విద్యుత్, సాగునీటి సమస్యలతో రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ విమర్శించారు.ముఖ్యమంత్రి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి రైతులు కూడా విద్యుత్ సమస్యలపై ఆందోళనకు దిగుతున్నారని ఆయన ప్రస్తావించారు.

# సింగరేణి కుటుంబాలకు తీపి కబురు..

**ఇళ్ల స్థలాలపై మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు**

: రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నాన్నారు. సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. జీవో 76 పరిగణనలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు.

సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను హైకోర్టు ఆదేశాలకు లోబడి 45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా అవకతవకలు లేదా నిబంధనలకు సంబంధించిన అంశాలు గుర్తిస్తే, అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం వాటిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. దశాబ్దాలుగా సింగరేణి ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.